క్లుప్తంగా

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

పెద్దపల్లి రూరల్: రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్ సూచించారు. బుధవారం మైభారత్ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఆర్టీసీ డిప్యూటీ రీజనల్ మేనేజర్ భూపాతిరెడ్డి, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ఎం.వెంకట్‌రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యం

పెద్దపల్లి రూరల్: కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తన పేరు ప్రకటించాక కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్న అనంతరం తొలిసారి పెద్దపల్లి మండలంలోని తన స్వగ్రామం బంధంపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు శాపంగా మారిన 317 జీవో రద్దు చేయాలని ఆనాడు, నేటికేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో పోరాటం చేయడంతో పరిష్కార దిశగా అడుగులు పడ్డాయని గుర్తుచేశారు. నాయకులు మల్క రాజేశం, శిలారపు పర్వతాలు, కావేటి రాజగోపాల్, రాజన్న పటేల్, ఉప్పు కిరణ్, రాజం మహంత కృష్ణ, సత్యనారాయణ, వేల్పుల రమేశ్, కారంగుల శ్రీను, సతీశ్, శంకర్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కాల్వశ్రీరాంపూర్: ఇంగ్లిష్ ఒలంపియాడ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం మల్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు దక్కించుకున్నారు. ఆంగ్ల ఫోరం అధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి ఇంగ్లిష్ ఒలంపియాడ్ పోటీల్లో తొమ్మిదో తరగతికి చెందిన విద్యార్థులు వి.సాయిశివాణి, పి.అక్షయ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ సత్యనారాయణ పేర్కొన్నారు.

శ్మశాన వాటిక సమస్య పరిష్కరించాలి

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం గుంటూరుపల్లి గ్రామంలో శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని మాల సంఘం ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కోయ శ్రీహర్షకి వినతిపత్రం అందించారు.

బడీడు పిల్లల సర్వే



చిన్నారిని గుర్తించిన సీఆర్పీ రామ్‌కుమార్

జ్యోతినగర్: బడీడు పిల్లలు విధిగా చదువుకునేందుకు ప్రభుత్వం బడి బయట పిల్లల సర్వేను సమగ్రవంతంగా నిర్వహిస్తోంది. బుధవారం రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మకాలనీ, పీకేఆర్‌కాలనీల్లో సీఆర్పీ రామ్‌కుమార్ సర్వే చేపట్టారు. బడికి వెళ్లకుండా ఉన్న ఓ విద్యార్థిని గుర్తించారు. విద్యార్థిని పాఠశాలలో చేర్పేందుకు సమీప పాఠశాల ఉపాధ్యాయుడు ప్రశాంత్‌రెడ్డి వద్దకు తీసుకెళ్లారు.

రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించండి

జ్యోతినగర్: ఆర్టిజన్లను విద్యుత్ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పవర్ స్టేషన్, సెంట్రల్ కార్యాలయ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 24 వరకు జిల్లా కేంద్రంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, చంద్రమౌళి, నాగరాజు, ప్రసాద్, నర్సయ్య, స్వప్న, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం

పెద్దపల్లి రూరల్: తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న పెద్దపల్లి పట్టణానికి చెందిన మొహమ్మద్ సిరాజుద్దీన్‌కు ఎన్హాన్సింగ్ సెక్యూరిటీ ఇన్ వైర్‌లెస్ సెన్సార్ నెట్వవర్క్ త్రూ మలేషియాస్ ఫ్రీ డేటా ఫార్వర్డ్ స్ట్రాటజీ అనే అంశంపై చేసిన పరిశోధనకు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాద్ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంప్ర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

మహాసభలు విజయవంతం చేయాలి

కాల్వశ్రీరాంపూర్: సీపీఎం నిర్వహిస్తున్న 4వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని జిల్లా కమిటీ సభ్యుడు సీపెల్లి రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం కాల్వశ్రీరాంపూర్ అంబేడ్కర్ చౌరస్తాలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతాయన్నారు.



ఉపాధ్యాయుల బోధన పరిశీలన

జ్యోతినగర్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును రామగుండం మండల విద్యాధికారి చంద్రయ్య పరిశీలించారు. ఎన్టీపీసీ రామగుండం టీటీఎస్‌లోని జెడ్పీ హైస్కూల్‌లో 9వతరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చొని పాఠాలు విన్నారు. భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు శ్రీధర్ తన బోధనాతీరుతో విద్యార్థులకు చక్కగా ప్రయోగం ద్వారా వివరించడంతో అభినందించారు.



వైజ్ఞానిక ప్రదర్శనతో సృజనాత్మకత

రామగుండం: వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణతో విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరుగుతుందని, భావి శాస్త్రవేత్తలుగా తయారయ్యేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు పునాదిలా ఉపయోగపడతాయని రామగుండం ఎస్సై గుండేటి సంధ్యారాణి అన్నారు. బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ ఏరియాలోని నవోదయ హైస్కూల్‌లో టెక్నోవా పేరుతో వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభించి మాట్లాడారు.



వాజ్‌పేయ్ జయంతి విజయవంతం చేయండి

మంథని: మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయ్ శత జయంతి వేడుకలను ఈనెల 26 నుంచి నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి తెలిపారు. బుధవారం పోస్టర్‌ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌తో కరీంనగర్‌లో ఆవిష్కరించినట్లు తెలిపారు. అభిమానులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తేలిన లెక్క..

- రైతు భరోసా 2,677.26 ఎకరాలకు కట్
- జిల్లాలో వ్యవసాయ సాగు చేస్తున్న భూమి 2,17,336
- పట్టాదారు పాసు పుస్తకాలు 1,48,894
- రైతులు 88,583



సుల్తానాబాద్‌లో ఇల్లు నిర్మించిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ భూములను గుర్తించాలని ఇటీవల రెవెన్యూ వ్యవసాయ అధికారులతో సర్వే నిర్వహించింది. ఈనెల 16 నుంచి 20 వరకు గ్రామాలు, క్లస్టర్లవారీగా చేపట్టారు. అనర్హుల జాబితా, ఎకరాలను గుర్తించారు. జిల్లా వ్యాప్తంగా 2,677.26 ఎకరాలకు రైతు భరోసా కత్తిరించి గ్రామసభలవారీగా చదివి వినిపిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఈనెల 26 నుంచి రైతు భరోసా అందజేసేందుకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో ఉన్న వ్యవసాయ భూముల సర్వే పలు శాఖల అధికారులు చేపట్టారు. ఈనెల 16 నుంచి 20 వరకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు ఈ సర్వేలో పాల్గొన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా రైతులకు పెంచి అందజేస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో సాగుకు యోగ్యమైన భూముల సర్వే జరిపారు. అర్హత లేని భూములను గుర్తించారు.

మార్గదర్శకాలు..

- గ్రామాలు, పట్టణాల్లో వ్యవసాయ భూముల్లో ఎక్కువ సంఖ్యలో ఇళ్ల నిర్మాణంతోపాటు పలు రకాల పరిశ్రమలు ఏర్పడినా వ్యవసాయ భూములుగానే రెవెన్యూ పట్టాదారుల కాలంలో పరిగణిస్తున్నారు. వాటిని ఈ సర్వేలో తొలగించనున్నారు.
- వ్యవసాయ భూముల్లో ఇల్లు నిర్మించడంతో నాలా చెల్లించిన తర్వాతే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి.
- రైస్ మిల్లులు, గోదాములు, ఇటుక బట్టీలు, ఇసుక క్వారీలు, బండరాళ్లు, మైనింగ్, చిన్న పరిశ్రమలు వినియోగిస్తున్న భూములు, రియల్ ఎస్టేట్, లేఅవుట్ మారిన భూములు, సాగు చేయని భూములకు రైతు భరోసా వర్తించదని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది.

2,677.26 ఎకరాల గుర్తింపు

జిల్లావ్యాప్తంగా నాలుగు మున్సిపల్టీతోపాటు 269 గ్రామ పంచాయతీలు, జిల్లా కేంద్రం పట్టణ సమీపంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుందుకుంది. ఆ ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లో రైతుబంధు పథకం ద్వారా గతంలో లబ్ధి పొందారు. ప్రస్తుతం రైతు భరోసాలో వాటిని సర్వే చేసి కత్తిరిస్తున్నారు. రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సహాయం పొంది సాగుకు యోగ్యం కాని భూములు జిల్లాలో 2,677.26 ఎకరాలున్నాయి. జిల్లాలో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా చేసిన సర్వేలో బయటపడింది. గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో వైఎస్సార్ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలందరికీ భూములను పంపిణీ చేశారు. అందులో కొందరు సాగు చేస్తుండగా.. మరికొందరి స్థలాల్లో రాళ్లు, బీడు భూములున్నట్లు గుర్తించారు. కొందరు పట్టాలు పొందినా.. క్షేత్రస్థాయిలో భూములున్నా సరిహద్దుల సమస్య ఉత్పన్నం కావడంతో దున్నుకోవడం లేదనే ఆరోపణ ఉంది. వెంచర్లతోపాటు వెలిశాయి. వాటికి సైతం పెట్టుబడి సాయం అందడంతో ప్రభుత్వ ధనం దుర్వినియోగమవుతుందని భావించి ప్రభుత్వం సర్వేలు చేపట్టింది. సాగుకు యోగ్యమైన భూములకే రైతు భరోసా పథకం అందనుంది.

భూములను గుర్తించాం



జిల్లాలో సాగుకు యోగ్యం కాని భూమిని సర్వేలో క్షేత్రస్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు 2,677.26 ఎకరాలు గుర్తించారు. గ్రామసభల్లో వాటి వివరాలను వెల్లడిస్తారు. రైతుల అభ్యంతరాలు స్వీకరించి తదుపరి చర్యలు తీసుకుంటాం. సాగుకు యోగ్యమయిన భూములకే రైతు భరోసా అందుతుంది. పరిశ్రమలు, ఇళ్ల నిర్మాణం చేసిన వాటికి వాటి సర్వే నంబర్లు ఎంత భాగం ఉందో చూసి కత్తిరిస్తాం.

– ఆదిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, పెద్దపల్లి



సుల్తానాబాద్: పట్టణంలోని కాల్వశ్రీరాంపూర్ చౌరస్తా వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించారు. మరుగుదొడ్లు మూసివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు, ప్రయాణికులకు ఉపయోగపడే మరుగుదొడ్లను వెంటనే తెరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

డిజిటల్ అరెస్ట్ బాధితులే ఎక్కువ

గోదావరిఖని: ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్టుల పేరుతో మోసపోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంటోందని సైబర్ క్రైం సీఐ కృష్ణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక సింగరేణి ట్రైనింగ్ సెంటర్‌లో సైబర్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

మైనార్టీ పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

గోదావరిఖనిటౌన్: స్థానిక సప్తగిరికాలనీలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల(రామగుండం)లో 2025–26 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ గుల్బమ్ శ్రీధర్ తెలిపారు. 5వతరగతిలో పూర్తి 80 సీట్లతోపాటు 6, 7, 8 తరగతుల్లో పరిమిత సంఖ్యలో బ్యాక్‌లాగ్ మైనార్టీ కేటగిరి సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 5వతరగతిలో మొత్తం సీట్లకు గాను 60 సీట్లు మైనార్టీ, 10 బీసీ, 4 ఎస్సీ, 4 ఎస్టీ, 2 ఓసీ చొప్పున కేటాయించారన్నారు.



◄ ప్రిన్సిపాల్ శ్రీధర్

ఫోన్ అప్పగింత



సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై సనత్‌కుమార్

జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన ఆందుర్తి సందీప్ తన వాహనంపై వెళ్తున్న క్రమంలో తన సెల్‌ఫోన్ పోగొట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ పోర్టల్‌లో కేసు నమోదు చేసి సిగ్నల్ ఆధారంగా ఫోన్‌ను గుర్తించారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో బాధితుడు సందీప్‌కు ఎస్సై సనత్ కుమార్ సెల్‌ఫోన్‌ను అప్పగించారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

కమాన్‌పూర్: కమాన్‌పూర్, రొంపికుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ఆటల పోటీలు నిర్వహించారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

పెద్దపల్లి రూరల్: నిమ్మనపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు.

యువకుడి అదృశ్యం



సాయికిరణ్

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం రామగిరి మండలం సుందిళ్ల గడ్డంపల్లికి చెందిన రాయగుండం సాయికిరణ్(20) అనే యువకుడి అదృశ్యం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. సాయికిరణ్ ఇంటర్ వరకు చదువుకున్నాడు. రెండేళ్ల నుంచి గోదావరిఖనిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. జీతం తక్కువ వస్తోందని వారం రోజుల నుంచి ఆస్పత్రికి వెళ్లకుండా వేరే పని చూసుకుంటానని ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈనెల 21న ఉదయం పని చూసుకుంటానని తల్లికి చెప్పి ఇంట్లో నుంచి వెళ్లాడు. రాత్రయిన ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వెతికారు. ఆచూకీ తెలియ లేదని తండ్రి వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



రామగుండం: పెద్దంపేటలో..



ర్యాకల్‌దేవుపల్లిలో అధికారులతో వాగ్వాదానికి దిగుతున్న గ్రామస్తులు



జ్యోతినగర్: పేర్లు చూసుకుంటున్న లబ్ధిదారులు

ఊరూరా గ్రామసభలు

రామగుండం: ప్రజాపాలనలో భాగంగా బుధవారం రెండో రోజు అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట, రాయదండి, కుందనపల్లి గ్రామాల్లో ప్రశాంతంగా గ్రామసభలు జరిగాయి. అధికారులు పాల్గొన్నారు.

మంథని: ప్రజాపాలన గ్రామసభల్లో కొత్త దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. రెండో రోజు మండలంలోని 10 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం 562, రేషన్ కార్డులకు 426, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 453, రైతు భరోసాకు 47 దరఖాస్తులు వచ్చాయి. గురుకుల విద్యాసంస్థలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ కోరారు. బుధవారం ప్రజాపాలన వార్డు సభలో మాట్లాడారు.

ఎలిగేడు: నర్సాపూర్, రాములపల్లి, ర్యాకల్‌దేవుపల్లి, శివపల్లి, ధూళికట్ట గ్రామాల్లో అధికారులు బుధవారం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. నాలుగు పథకాల అర్హుల జాబితాను గ్రామసభల్లో చదివి వినిపించారు. ర్యాకల్‌దేవుపల్లిలో అర్హులైన వారి పేర్లు రాలేదని అధికారులతో వాగ్వాదానికి దిగారు. మండల ప్రత్యేక అధికారి నరేశ్‌కుమార్, తహసీల్దార్ బషీరొద్దీన్, ఎంపీడీవో భాస్కర్ రావు, ఎంపీవో ఆరిఫ్, ఏవో ఉమాపతి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతినగర్: రామగుండం మండలంలో ప్రజాపాలన దరఖాస్తులను పారదర్శకంగా స్వీకరిస్తున్నామని తహసీల్దార్ కుమారస్వామి అన్నారు. బుధవారం రామగుండం కార్పొరేషన్ 3, 23, 4వ డివిజన్లలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. 4వ డివిజన్ కృష్ణానగర్‌లో సమాఖ్య కార్యాలయంతోపాటు టీవీ గార్డెన్‌లో ఏర్పాటు చేయడంతో ప్రజలు కొంత ఇబ్బందికి గురయ్యారు. ముందుగా టీవీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసినట్లు అధికారులు సమాచారమందించారు. రెండుచోట్ల దరఖాస్తుల స్వీకరణ చేపట్టడంతో ప్రజలు తమ దరఖాస్తులు ఎక్కడ అందించాలో తెలియక తికమకపడ్డారు.



ఓదెడ్‌లో పథకాలు వివరిస్తున్న అధికారులు

ముత్తారం: ఓడెడ్, లక్కారం, ధర్యపూర్, సీతంపేటలో బుధవారం ప్రజాపాలన గ్రామసభలు సజావుగా సాగాయి. అధికారులు నాలుగు పథకాల లబ్ధిదారుల పేర్లను చదవి వినిపించారు. ఓడెడ్, లక్కారం, సీతంపేటలో లబ్ధిదారుల పేర్లను చదువుతున్న క్రమంలో స్థానికులు అధికారులను ప్రశ్నించారు. ఎలాంటి అవకతవకలు లేకుండా అర్హుల ఎంపిక జరుగుతుందని ఓడెడ్‌లో ఎంపీవో సురేశ్, లక్కారంలో మండల ప్రత్యేక అధికారి కాళిందని, తహసీల్దార్ సుమన్ అన్నారు. ఎంపీవో గోవర్ధన్, ఇరిగేషన్ డీఈఈ రాజేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెల: పిట్టలఎల్లయ్యపల్లి, జీలకుంట, గూడెం, లంబాడితండా, అబ్బిడిపల్లి, హరిపురం గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. హరిపురం గ్రామంలో గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపించారు. జాబితాలో పేర్లు లేవని ఎంపీడీవో తిరుపతిని నిలదీశారు. తహసీల్దార్ యాకయ్య, ఎంపీవో షబ్బీర్, ఏవో భాస్కర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: సంక్షేమ పథకాల జాబితాల్లో పేర్లు రాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ మధుసూధన్‌రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్ సూచించారు. సుద్దాల, తొగర్రాయి, భూపతిపూర్, చిన్నబొంకూర్, మంచిరామి, ఐతరాజుపల్లి, చిన్నకల్వల, గర్రెపల్లి, నారాయణపూర్ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14, 39 డివిజన్ లక్ష్మీపురం, వీర్లపల్లి, మాతంగికాలనీలో వార్డు సభ నిర్వహించారు. కార్పొరేటర్లు నీల పద్మ, జెట్టి జ్యోతి, రామగుండం కార్పొరేషన్ డీఈ శాంతి స్వరూప్, ఏఈ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.


యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ అల్లూరు, 19వ డివిజన్ న్యూమారేడుపాక గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఎంపికైన అర్హులైన జాబితాను మంథని డీఎల్‌పీవో సతీశ్‌కుమార్ పరిశీలించారు.

రామగిరి: ఆదివారంపేట, లద్నాపూర్, పేద్దంపేట, వెంకట్రావ్‌పల్లి, కల్వచర్ల, ముస్త్యాల గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. జాబితాలో పేర్లు రాని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులను నిలదీశారు. ఆర్డీవో సురేశ్ ఎదుట గ్రామస్తులు ఆందోళన చేపట్టగా.. అర్హుల పేర్లు జాబితాలో చేరుస్తామనడంతో గొడవ సద్దుమణిగింది.

కమాన్‌పూర్: పథకాలకు భూములున్న వారిని ఎలా ఎంపిక చేస్తారని గ్రామ ప్రజలు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండారం, గొల్లపల్లె, రొంపికుంట గ్రామాల్లో బుధవారం అధికారులు ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు.

ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో అందించే సంక్షేమ పథకాలు అర్హులకందేలా చూడాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాటికొండ శంకర్, మేకల సంపత్, గుర్రం లక్ష్మిమల్లు, ఆకుల గట్టయ్య, బొమ్మగాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీవోడబ్ల్యూ మహిళలు

సభ విజయవంతం చేయాలి

జ్యోతినగర్: మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 24న జరగనున్న ప్రగతిశీల మహిళా సమాఖ్య ఐక్యతా సభను విజయవంతం చేయాలని పీవోడబ్ల్యూ నాయకురాలు రాజమల్లమ్మ కోరారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లో జరిగిన కార్యక్రమంలో సభ పోస్టర్ ఆవిష్కరించారు. సరోజన, ప్రమీల, పద్మ, శ్రీజ, లత, రాజేశ్వరి, జమున పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలో బుధవారం ప్రగతిశీల మహిళ సంఘం వాల్ పోస్టర్‌ను పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు రాజేశ్వరి నాయకులు, కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. మధునమ్మ, లక్ష్మి, పద్మ, రాంబాయి, లత, కొమురమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

విడతలవారీగా కాటమయ్య మోకులు

సుల్తానాబాద్: గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కాటమయ్య మోకులను పంపిణీ చేయనున్నట్లు సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ గురునాథ్ అన్నారు. బుధవారం సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయంలో గర్రెపల్లి గ్రామ గీత కార్మిక సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులతోపాటు గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులి కుమార్‌గౌడ్ ఆయనను సన్మానించారు. విడతలవారీగా గీత కార్మికులందరికీ కాటమయ్య మోకులను అందిస్తామన్నారు. పులి లచ్చయ్య, జాగిరి తిరుపతి, కేక్కర్ల కొమురెల్లి తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

పెద్దపల్లి రూరల్: మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేశ్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో డీఈవోకు వినతిపత్రమందించి మాట్లాడారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్, జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, సంఘాల నాయకులు బొల్లపల్లి లక్ష్మణ్, జంగం లక్ష్మి, వీరగోని భాగ్యలక్ష్మి, యశోద, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమేశ్

ఎల్‌వోసీ అందజేత

ఓదెల: అనారోగ్యానికి గురైన మడక గ్రామానికి చెందిన రమ్యకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2,50,000 చెక్కును ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు బుధవారం తన నివాసం శివపల్లిలో అందజేశారు.